News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :345 | ఖమ్మం | మంగళవారం జనవరి 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాజ్యాంగాన్ని రక్షిస్తం.. రిజర్వేషన్లు కాపాడుతం

- బీజేపీ హిడెన్ ఎజెండాతో పనిచేస్తోంది
- 400 సీట్లొస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుంది
- ప్రజలు చైతన్యవంతులైంద్రు ..240 మాత్రమే ఇచ్చారు
- వాళ్లకు అంబేద్కర్ పేరు, రాజ్యాంగం, రిజర్వేషన్లు నవ్వులాట అయ్యాయి
- ఇండోర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఇండోర్: కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ( జనవరి 27) మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు

వివరాలు 2లో..



## అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా

4,41,911 మంది అకౌంట్లలో 593 కోట్లు జమ



- ఎకరాకు రూ. 6 వేల చొప్పున వేసిన సర్కారు
- డబ్బు జమైనట్టు కర్షకులకు మెస్సేజ్ లు
- 9,48,333 ఎకరాల భూమికి పెట్టుబడి సాయం

రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా పథకం ప్రా రంభమైంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించిన విష యం తెలిసిందే. ఉదయం నుంచి రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం జమవుతోంది. 9,48,333 ఎకరాల భూమికి సంబంధించి 4,41,911 మంది అకౌంట్లలో 593 కోట్ల రూపాయలు జమయ్యాయి. ఉదయం నుంచి డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు తమ సెల్ ఫోన్ మెస్సేజ్ లు చెక్ చేసుకుంటూ గడిపారు. మధ్యాహ్నం తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయని రైతులు తెలిపారు. రైతు భరోసా నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రెవెన్యూ గ్రామాల ఆధారంగా రైతు భరోసా డబ్బులు జమయ్యాయి. కొన్ని మండలాల్లో పంచాయతీ పరిధిలో రెండు మూడు రెవెన్యూ గ్రామాలు ఉండటం వల్ల గ్రామాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుందని ఆయన వివరించారు.

## హైటెక్ సిటీ తరహాలో విశాఖలో డేటా సిటీ

- గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- 500 ఎకరాల్లో ఏర్పాటు
- ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

వివరాలు 2లో..



## గద్దర్‌కు పద్మశ్రీ పురస్కారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోం

- ఆయన వందల మంది భాజపా కార్యకర్తలు, పోలీసులను హత్య చేసిన వ్యక్తి
- రాష్ట్ర ప్రభుత్వం స్థాయి ఉన్న పేర్లనే సిఫారసు చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు


వివరాలు 2లో..



## ఆర్టీసీ సమ్మె నోటీస్

### ఆ రోజు నుంచి బంద్ అంటూ అల్టిమేటం

- ఇచ్చిన హామీలు అమలు చేయాలన్న జేఏసీ
- ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీలు అమలు చేయాలని నోటీసులు ఇవ్వాలని నిర్ణయం
- బస్ భవన్ కార్యాలయానికి చేరుకున్న కార్మిక సంఘ నాయకులు




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవా ణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ)లో మరోసారి సమ్మె సైరన్ మోగింది. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశారు ఆర్టీసీ ఎంప్లాయిస్. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్లో ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పెండింగ్ సమస్యలు

వివరాలు 2లో..

## మహిళల పేరిట ఇంటి పట్టాలు

- పట్టణాల్లో 2, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున పంపిణీ
- రెండేళ్లలో నిర్మాణం చేయకుంటే రద్దు
- పదేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు
- 'అందరికీ ఇళ్లు' పథకంపై ప్రభుత్వ ఉత్తర్వులు



అమరావతి: ఉచిత నివాస స్థలాల పట్టాలను మహిళల పేరిట అందజేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. పట్టణాల్లో 2, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న.. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మాత్రమే అందజేస్తామని వెల్లడించింది. గత మంత్రివర్గ సమావేశంలో 'అందరికీ ఇళ్లు' పథకం అమలుకు ఆమోదం తెలిపిన మేరకు ప్రభుత్వం నివాస స్థలాల పంపిణీపై జీఓ-23ను సోమవారం జారీ చేసింది. 'కన్వేయన్స్ డీడ్ రూపంలో పట్టాలు అందజేస్తాం. జారీ చేసిన తేదీ నుంచి పదేళ్ల అనంతరం వాటిపై యాజమాన్య హక్కులు కల్పిస్తాం. పట్టా పంపిణీ లేదా కన్వేయన్స్ డీడ్/నివాస గృహం మంజూరులో ఏది ముందైతే ఆ రోజు నుంచి రెండేళ్లలోగా నిర్మాణం పూర్తి చేయాలి' అని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా

వివరాలు 2లో..

## కంగ్రాట్యులేషన్స్ మై డియర్ ఫ్రెండ్.. ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

- డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో తొలిసారి మాట్లాడిన నరేంద్రమోదీ!
- ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణం చేశాక తొలిసారి ఫోన్ కాల్
- ప్రియమిత్రుడితో మాట్లాడటం ఆనందంగా ఉందన్న మోదీ
- పరస్పర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం పని చేస్తామన్న మోదీ



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని మోడీ ఫోన్ చేశారు. అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఫస్ట్ టైమ్ సోమవారం (జనవరి 27) అతడికి ఫోన్ చేసి ప్రధాని మోడీ మాట్లాడారు. కంగ్రాట్యులేషన్స్ మై డియర్ ఫ్రెండ్ అంటూ సెకండ్ టైమ్ ప్రెసిడెంట్‌గా ఎలెక్టైన ట్రంప్‌కు ఈ సందర్భంగా మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు

వివరాలు 2లో..

## రికార్డులు, సాక్షులు ఉన్నచోటే.. విచారించడం మేలు

- వేరే రాష్ట్రానికి బదిలీ చేస్తే, మరో 10-15 ఏళ్లు పడుతుంది
- జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో సుప్రీంకోర్టు ఆదేశాలు
- రఘురామ పిటిషన్ కొట్టివేత
- జగన్ బెయిల్ రద్దు వ్యాజ్యం ఉపసంహరణ

వివరాలు 2లో..

జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచా రణ వేగంగా పూర్తి కావాలనుకుం టే ట్రయల్‌ను ప్రస్తుతం సాక్షులు, ఫిర్యాదుదారులు ఉన్నచోటే ఉంచడం మంచిదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ కేసుల విచారణను బదిలీ చేస్తే విచారణ వేగవంతం అవుతుందనడానికి కారణాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది



## కేటీఆర్‌కు ఆలోచన తక్కువ.. ఆవేశం ఎక్కువ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. సోమవారం (జనవరి 27) ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాలు (రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు)

వివరాలు 2లో..

## అమరావతిలో ఏసీఏ బిగ్ ప్లాన్.. రూ.800 కోట్ల రూపాయలతో దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం

దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించేం దుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. 1.25 లక్షల మంది ప్రేక్షకులు కూర్చునే సీటింగ్ కెపాసిటితో ఈ స్టేడియం తయారు కానున్నట్లు సమాచారం. అత్యంత గ్రాండ్ గా ఈ స్టేడియం నిర్మించాలని చూస్తుంది. ఈ స్టేడియానికి రూ.800 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంను దాటి నెంబర్ వన్ క్రికెట్ స్టేడియం అవ్వడం గ్యారంటీ. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమరావతిలో

వివరాలు 2లో..





## గద్దర్‌ను హత్య చేశారు.. అన్ని ఆధారాలున్నాయ్

ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణంపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా శాంతి పార్టీలో చేరిన గద్దర్‌ను కొందరు హత్య చేశారని.. గద్దర్ హత్యకు గురయ్యారనడానికి మా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. గద్దర్ మరణంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేఏ పాల్ సోమవారం (జనవరి 27) నిర్మల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డిలపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి గద్దెనెక్కి 13 నెలలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని..

వివరాలు 2లో..

# హైటెక్ సిటీ తరహాలో విశాఖలో డేటా సిటీ

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటు కంపెనీలకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ ఆధారిత కంపెనీలకు డేటా సిటీని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

**ప్రముఖ ఐటీ కంపెనీల దృష్టి**

గూగుల్ సంస్థ విశాఖలో 80 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'డేటా సిటీ' అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఏఐ వినియోగం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడానికి గూగుల్ సంస్థ సహకరించేలా అవగాహన ఒప్పందం కుదిరింది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) విస్తరణ ప్రాజెక్టును విశాఖలో ఏర్పాటు చేస్తోంది. మేధా టవర్స్‌లో ఖాళీ స్థలాన్ని ఈ సంస్థకు ప్రభుత్వం తాత్కాలికంగా కేటాయించింది. 90 రోజుల్లో కార్యకలాపాలు ప్రారంభించనుంది. శాశ్వత కార్యాలయ నిర్మాణానికి 30 ఎకరాలు కేటాయించింది.

కొత్త క్యాంపస్ ఏర్పాటు కోసం పలు ప్రాంతాలను ఇన్ఫోసిస్ పరిశీలిస్తోంది. విస్తరణపై దృష్టి పెట్టిన విప్రోను విశాఖకు తీసుకొచ్చేలా ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది.

కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఆ సంస్థ త్వరలో విశాఖకు వచ్చే అవకాశముంది.

**ఐటీ కంపెనీలతో లోకేశ్ చర్చలు**

ఇటీవల దావోస్‌లో ప్రపంచ దేశాల పెట్టుబడుల సదస్సులో పలు సంస్థల సీఈవోలతో మంత్రి లోకేశ్ సమావేశమై.. ఐటీ రంగానికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించారు. ఏఐ, డీప్‌టెక్ రంగాల్లో నవీన ఆవిష్కరణల కోసం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయాలని స్విస్ పరిశోధన సంస్థలను ఆహ్వానించారు. సాంకేతికత బదిలీ కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్ల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఆ సంస్థను కోరారు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తోనూ సమావేశమయ్యారు. 'ప్రపంచంలోని 100 అత్యుత్తమ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు సంప్రదింపులు జరుపుతున్నాం. ఐటీ రంగం ద్వారా 5 లక్షల మందికి ఉపాధి కల్పించాలన్నదే ఆలోచన. రాష్ట్రంలో ఏర్పాటు చేసే మొదటి 500 కంపెనీలను ప్రాధాన్యంగా తీసుకుని దేశంలో ఎవరూ ఇవ్వనంత తక్కువ ధరకు భూములిస్తాం' అని పలు ఐటీ సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు.

# గద్దర్‌కు పద్మశ్రీ పురస్కారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోం

వందల మంది భాజపా కార్యకర్తలను గద్దర్ హత్య చేశారని, అలాంటి వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పద్మ పురస్కారాల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, గద్దర్ పేరును ప్రతిపాదించినా ఎందుకు ఇవ్వలేదని విలేకరులు ప్రశ్నించగా.. బండి సంజయ్ స్పందించారు. "రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వారందరికీ కేంద్ర పురస్కారాలు ఇవ్వరు. పద్మశ్రీ వచ్చే స్థాయి ఉన్న వారి పేర్లనే సిఫారసు చేయాలి. గద్దర్‌ది మావోయిస్టు భావజాలం. ఆయన మా భాజపా కార్యకర్తలను వందల మందిని హత్య చేశారు. కాంగ్రెస్, తెదేపాకు చెందిన వారిని, పోలీసులను అనేక మందిని చంపించారు. ఎంపీ డీకే అరుణ తండ్రి చిట్టెం నర్సిరెడ్డిని, మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావులను కూడా మావోయిస్టులే హత్య చేశారు. గద్దర్ లాంటి వ్యక్తికి ఎట్టి పరిస్థితుల్లో పద్మ పురస్కారం ఇవ్వం. ఫలానా రాష్ట్రం వారికే ఇవ్వాలి, మరో రాష్ట్రం వారికి ఇవ్వొద్దనే భేదం కేంద్రానికి ఉండదు.

**పథకాలకు పేర్లు మారిస్తే ఊరుకోం**

కేంద్రం ఇచ్చే నిధులతో చేపట్టే సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మారిస్తే ఊరుకోం. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులతో ఇచ్చే పథకాలకు ఇందిరాగాంధీ పేరు కాకపోతే లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు. కానీ కేంద్రం సొమ్ము తీసుకొని పేర్లు మార్చి ప్రజలను మభ్యపెడితే ఊరుకునే ప్రసక్తే లేదు. రేషన్‌కార్డు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం. దానిపై మీ ఫొటో ఎలా పెట్టుకుంటారు? ఒక వేళ మీరు పేర్లు మారిస్తే రేషన్‌కార్డులు, ఇళ్లను మేమే నేరుగా లబ్ధిదారులకు అందిస్తాం" అని సంజయ్ పేర్కొన్నారు.

**సంజయ్‌ని కేంద్రమంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి**

**-కాంగ్రెస్**

గద్దర్‌కు 'పద్మశ్రీ' పురస్కారం ఇచ్చే విషయంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గుమంది. ఆయన వెంటనే తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, ప్రధాని మోదీ సంజయ్‌ని కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసింది. ఈ విషయంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కార్పొరేషన్ల ఛైర్మన్లు అన్వేశ్‌రెడ్డి, బెల్లయ్యనాయక్, మెట్టు సాయికుమార్ తదితరులు సోమవారం వేర్వేరుగా స్పందించారు. 'ఆరెస్సెస్, భాజపా నేతలకే అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో ఉందా? నాడు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన సభలో గద్దర్‌ను భాజపా నేతలు ఆలింగనం చేసుకున్నప్పుడు ఆయన భావజాలం గుర్తుకు రాలేదా? కర సేవకుల మీద కాల్పులు చేయించిన నేతలకు అవార్డులు ఇచ్చినప్పుడు భావజాలం ఆలోచన ఎటుపోయింది? లెఫ్ట్ భావజాలం ఉన్న వ్యక్తులు భాజపాలో లేరా? ఈటల రాజేందర్‌ను పార్టీలో చేర్చుకొని ఎంపీని చేయలేదా? భాజపా నేతలు సిద్ధాంతాలకు, భావజాలానికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చేశారు. భాజపా నేతలు ఒప్పుకొన్నా.. ఒప్పుకోకపోయినా గద్దర్ పేరు చిరస్మరణీయం' అని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. నాయకులు అద్దంకి దయాకర్, చరణ్‌కౌశిక్ యాదవ్, సామ రామ్మోహన్‌రెడ్డి, సతీష్ మాదిగ, ఇందిర శోభన్, ఛానగాని దయాకర్ తదితరులు కూడా సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు.

# రికార్డులు, సాక్షులు ఉన్నచోటే.. విచారించడం మేలు

- మొదటి పేజి తరువాయి

. ఇది జమ్మూ కశ్మీర్‌కు బదిలీచేస్తే నిర్ణయం వెలువరించడానికి కనీసం మరో 10-15 ఏళ్లు పడుతుందని వ్యాఖ్యానించింది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో విపరీతమైన జాప్యం జరుగుతున్నందున ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ వైకాపా ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేస్తూ, దాన్ని కొట్టేసింది. ఈ కేసులను సీబీఐ కోర్టు రోజువారీగా విచారించాలని తెలంగాణ హైకోర్టు గతంలోనే ఆదేశాలు ఇచ్చినందున, మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదంటూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్‌చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం సోమవారం ఉత్తర్వులిచ్చింది. పిటిషనర్ తరఫు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్, జగన్ తరఫు న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, రంజిత్‌కుమార్, నిరంజన్‌రెడ్డిల వాదనలు విన్న ధర్మాసనం'వాద, ప్రతివాదుల వాదనలు విన్నాం. తెలంగాణ హైకోర్టు గతేడాది జులై 23న, వివిధ సందర్భాల్లో ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, సంబంధిత సీబీఐ కోర్టులో ఈ కేసుల ప్రాసిక్యూషన్‌లో పురోగతి లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది మా దృష్టికి తెచ్చారు. తీవ్ర జాప్యం జరుగుతున్నందున ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని పిటిషనర్ కోరారు. అయితే, విచారణ వేగవంతానికి అది ఏ మాత్రం ఉపయోగపడదని మేం భావిస్తున్నాం. ఈ పిటిషన్‌ను తదుపరి పరిశీలించాల్సిన అవసరం లేదు. డిస్మిస్ చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

**వారంలో 2 రోజులైనా విచారిస్తున్నారుగా!**

ఈ కేసుల విచారణ ఏ స్థాయిలో ఉందని జస్టిస్ నాగరత్న అడగ్గా, జగన్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ బదులిస్తూ 'ఇందులో పెద్దసంఖ్యలో కేసులున్నాయి. వంద మంది నిందితులు వందల సంఖ్యలో డిశ్చార్జి పిటిషన్లు వేశారు. వాటిపై విచారణ జరుగుతోంది. ఎంపీ, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసులను వేగవంతంగా విచారించాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ ఉత్తర్వుల మేరకే తెలంగాణ హైకోర్టు ఈ కేసుల ట్రయల్‌ను పర్యవేక్షిస్తోంది. రోజువారీ విచారణ జరపాలన్న ఆదేశాల మేరకు, సీబీఐ కోర్టులో రోజువారీ విచారణ సాగుతోంది' అని పేర్కొన్నారు. ఈ వాదనలను రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ ఖండించారు. అక్కడ రోజువారీ విచారణేమీ జరగలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. జస్టిస్ సతీష్‌చంద్రశర్మ జోక్యం చేసుకుంటూ 'సీబీఐ కోర్టు ముందు ఇదొక్కటే కేసు ఉండదు. సీబీఐ న్యాయమూర్తిపై ఎంతో పనిభారం ఉంటుంది. ఇందులో ట్రక్కుల కొద్ది పేపర్లు ఉంటాయి. ఈ కేసులను పర్యవేక్షించిన హైకోర్టు ధర్మాసనంలో నేను కూడా సభ్యుడిగా ఉన్నాను. డిశ్చార్జి పిటిషన్లపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం వెలువరించాలని జస్టిస్ ఆలోక్ అరాధే ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది' అని గుర్తుచేశారు. దాంతో రఘురామ న్యాయవాది ఆ ఉత్తర్వుల ప్రతిని ధర్మాసనానికి అందించారు. 'ఈ కేసులను ప్రతి శుక్ర, శనివారాల్లో మాత్రమే విచారిస్తున్నారు తప్ప, రోజువారీగా విచారించడం లేదు. డిశ్చార్జి అభ్యర్థనలపై పదేళ్లయినా నిర్ణయం వెలువరించలేదు' అని పేర్కొన్నారు. ఈ వాదనలతో జస్టిస్ సతీష్‌చంద్ర విభేదించారు. 'మిగతా క్రిమినల్ కేసులపై 2-3 నెలలకోసారి విచారణ చేపడుతుంటారు. ఇందులో కనీసం శుక్ర, శనివారాల్లోనైనా విచారిస్తున్నార'ని వ్యాఖ్యానించారు. జస్టిస్ నాగరత్న కల్పించుకొని 'ఈ కేసులు కొలిక్కి రావాలనుకుంటే సాక్షులు, ఫిర్యాదుదారులు ఉన్నచోటనే విచారణ కొనసాగనివ్వండి. వీటిని మేం పర్యవేక్షించాలని ఆశించొద్దు. వేరే రాష్ట్రానికి బదిలీ చేస్తే విచారణ వేగవంతమవుతుందని ఎలా అనుకుంటారు? అందుకు కారణాలేవీ కన్పించడం లేదు. విచారణను జాప్యం చేయడం మీ ఉద్దేశమైతే తప్పు' అని పేర్కొన్నారు. రికార్డులు, సాక్షులంతా తెలంగాణలోనే ఉన్నారని గుర్తుచేసిన జస్టిస్ సతీష్‌చంద్ర.. ఇది జమ్మూ కశ్మీర్‌కు బదిలీచేస్తే నిర్ణయం వెలువరించడానికి కనీసం 10-15 ఏళ్లు పడుతుందన్నారు. రఘురామ తరఫు న్యాయవాది బదులిస్తూ, 'ఇక్కడ కూడా 15 ఏళ్లయినా ఎలాంటి పురోగతి లేదు. 2011లో ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. డిశ్చార్జి పిటిషన్లపై రిజర్వ్ చేసిన ఆదేశాలు కూడా వెల్లడించడం లేదు. ఇక్కడ జడ్జిలు డిశ్చార్జి పిటిషన్లపై విచారించి తీర్పు రిజర్వ్ చేయడం, తర్వాత బదిలీ అయి వెళ్లిపోవడం ఓ 'మోడస్ ఆపరెండీ'గా నడుస్తోంది. ఇదే విషయాన్ని సీబీఐ తన అఫిడవిట్‌లో స్పష్టంగా చెప్పింది' అని గుర్తుచేశారు. జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, జడ్జిల బదిలీలు మూడేళ్లకోసారి జరుగుతాయి కదా అని ప్రశ్నించారు.

జగన్ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ వేసిన మరో పిటిషన్‌పై విచారణ కొనసాగించడానికి సుప్రీంకోర్టు విముఖత చూపింది. 'బెయిల్ రద్దుకు ఏ కారణాలూ లేవు. బెయిల్ నిబంధనలు ఉల్లంఘించినట్లు ఒక్క ఉదాహరణ కూడా లేదని ప్రతివాదులు చెప్పినందున బెయిల్ రద్దు వీలుకాద'ని జస్టిస్ నాగరత్న స్పష్టం చేశారు.

# మహిళల పేరిట ఇంటి పట్టాలు

- మొదటి పేజి తరువాయి

ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వచ్చాయని తెలిపారు.

**ఇవీ నిబంధనలు**

అర్హులకు జీవితకాలంలో ఒకసారే ఉచిత నివాస స్థల పట్టా అందజేస్తారు.

లబ్ధిదారు పేరున రాష్ట్రంలో మరెక్కడా సొంత స్థలం, ఇల్లు ఉండకూడదు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గృహ పథకాల్లో లబ్ధి పొంది ఉండకూడదు.

లబ్ధిదారుకు అయిదెకరాల మెట్ట లేదా 2.5 ఎకరాలకు మించి మాగాణి భూమి ఉండకూడదు. వారి ఆధార్ కార్డును పరిగణనలోకి తీసుకుంటారు.

గత ప్రభుత్వ హయాంలో దూర ప్రాంతాల్లో కేటాయించిన స్థలాలు, లేఅవుట్లలో.. లబ్ధిదారులు నిర్మాణానికి ఆసక్తి చూపకుంటే వాటిని రద్దు చేస్తారు.

శ్మశానాలకు దగ్గరగా, ముంపు సమస్యలుంటే.. ఆయా కేటాయింపులను రద్దుచేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించారు. వారు మొత్తం లేఅవుట్‌ను కూడా రద్దు చేయొచ్చు. అర్హులకు మరోచోట స్థలాలు కేటాయించొచ్చు.

స్థలాల కేటాయింపు జరిగి.. అది కోర్టు కేసుల్లో ఉంటే దాన్ని రద్దు చేయడానికి, వారికి మరోచోట కేటాయింపులు చేసేందుకు కూడా కలెక్టర్లకు అధికారం ఇచ్చారు.

లేఅవుట్లలో అక్కడక్కడ ఖాళీగా ఉన్న ప్లాట్లను, స్వాధీనం చేసుకున్న వాటిని తీసుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి కనబరిస్తే.. పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర చొప్పున కేటాయిస్తారు.

పట్టణాలు/గ్రామాల యూనిట్‌గా పట్టాల జారీ ప్రక్రియ చేపడతారు.

గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన చేపడతారు. లబ్ధిదారుల తుది జాబితాను కలెక్టర్ల ఆమోదంతో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ప్రకటిస్తారు.

గ్రామకంఠంలో స్థలాలు కలిగిన వారికి.. ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు వీలుగా పొజిషన్ సర్టిఫికెట్‌లు జారీ చేస్తారు.

నిబంధనలకు వ్యతిరేకంగా ఇప్పటికే పంపిణీ చేసిన పట్టాలు, రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేయని స్థలాల కేటాయింపులను రద్దు చేస్తారు.

పట్టాలు పొందిన వారికి గృహ నిర్మాణ శాఖ గృహాలను మంజూరు చేస్తుంది.

**వీటిని పరిశీలించాలి..**

అధికారులు ప్రభుత్వ స్థలాల్లోనే లబ్ధిదారులకు కేటాయింపులు చేయాలి. ప్రభుత్వ సంస్థలు/కార్పొరేషన్లు, ఇతర ప్రభుత్వ సంస్థల వద్ద వాటి అవసరాలకు మించి భూములుంటే.. వాటినీ ఇళ్ల పట్టాల కోసం పరిశీలించాలి.

ఏపీఐఐసీ ద్వారా ఇండస్ట్రియల్ పార్కుల కోసం కేటాయించిన భూములు ఖాళీగా ఉన్నట్లయితే.. వాటినీ వినియోగించొచ్చు.

భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) భూములనూ పరిగణనలోకి తీసుకోవచ్చు.

పేదల కోసం భూములు ఉచితంగా ఇచ్చేందుకు ముందుకొచ్చే దాతలను గుర్తించాలి.

ఇళ్ల పట్టాల పంపిణీకి అనువైన స్థలాలు లేకుంటే.. సమీప గ్రామాల్లోనూ పరిశీలించొచ్చు.

తప్పని పరిస్థితులు ఉత్పన్నమైతేనే ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూములను కొనుగోలు చేయాలి.

ఎసైన్డ్ భూములను సేకరించాల్సి వస్తే.. వాటి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలి.

ఈ మొత్తం ప్రక్రియను రాష్ట్రస్థాయిలో రెవెన్యూ శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఉండే కమిటీ పర్యవేక్షిస్తుంది. ఇందులో మున్సిపల్, హౌసింగ్ శాఖల మంత్రులు, అధికారులు సభ్యులుగా ఉంటారు. జిల్లాల్లో ఇన్‌ఛార్జి మంత్రుల నేతృత్వంలో కమిటీలు ఉంటాయి.

## కేటీఆర్‌కు ఆలోచన తక్కువ.. ఆవేశం ఎక్కువ

- మొదటి పేజి తరువాయి

కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు ఆలోచన తక్కువ.. ఆవేశం ఎక్కువ అని ఎద్దేవా చేశారు. పథకాలు మండలంలో ఒక్క గ్రామానికే అంటూ ప్రజ లను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డ సీతక్క.. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అన్ని గ్రామాల్లో పథకాలు అమలు చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి తీరుతామని హామీ ఇచ్చారు. నాలుగు కొత్త పథకాల ప్రారంభోత్సవాలతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలి విడతలో భాగంగా హైదరాబాద్ జిల్లాను మినహాయించి రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాలు ప్రారంభించారు. దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఒక్క గ్రామంలోనే ఓట్లు అడిగిందా..? ఒక్క గ్రామ ప్రజలు ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ నేతలు గెలిచారా..? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. అన్ని గ్రామాల్లో స్కీములు ఇంప్లిమెంట్ చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే కేటీఆర్ వ్యాఖ్యలకు పై విధంగా మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.

## రాజ్యాంగాన్ని రక్షిస్తం.. రిజర్వేషన్లు కాపాడుతం

- మొదటి పేజి తరువాయి

అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కంగ్రాట్యులేషన్స్ మై డియర్ ఫ్రెండ్.. ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

- మొదటి పేజి తరువాయి

కూలంకషంగా చర్చించారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు, భద్రత కోసం అమెరికా, భారత్ కలిసి పని చేస్తాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్ మాట్లాడిన విషయాన్ని ప్రధాని మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. "నా ప్రియమైన మిత్రుడు, యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్‌తో మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది. రెండోసారి చారిత్రాత్మక విజయం సాధించిన ట్రంప్‌ను ఈ సందర్భంగా అభినందించా. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించాం. అమెరికా, భారత్ పరస్పర విశ్వసనీయ భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నాము. ప్రజల సంక్షేమం ప్రపంచ శాంతి, శ్రేయస్సు, భద్రత కోసం మేము కలిసి పని చేస్తాం' అని ప్రధాని మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారు. 2024 నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. డెమొక్రటిక్ అభ్యర్థిని కమలా హ్యారిస్‌పై రిపబ్లికన్ పార్టీ తరుఫున పోటీ చేసిన ట్రంప్ ఘన విజయం సాధించాడు. తద్వారా రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించారు ట్రంప్. ఈ క్రమంలోనే 2025, జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. వచ్చి రావడంతోనే ట్రంప్ తనదైన దూకుడుతో వ్యవహరిస్తున్నారు. జో బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన దాదాపు 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను రద్దు చేశారు. జన్మతః పౌరసత్వం రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకుని పాలనలో ట్రంప్ తనదైన మార్క్ ప్రదర్శిస్తున్నారు.

## అమరావతిలో ఏసీఏ బిగ్ ప్లాన్.. రూ.800 కోట్ల రూపాయలతో దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం

- మొదటి పేజి తరువాయి

60 ఎకరాల భూమిని కోరినట్లు ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రకటించారు. మీడియాతో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్‌లో, అమరావతిలో 200 ఎకరాల్లో ప్లాన్ చేసిన పెద్ద స్పోర్ట్స్ సిటీలో ఈ ప్రాజెక్ట్ భాగమని చిన్ని తెలిపారు. ఇందుకు గాను బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నుండి ఆర్థిక సహాయం కోరబడుతుంది. "ఈ స్టేడియం దేశంలో క్రికెట్ మౌలిక సదుపాయాలను పునర్నిర్వచించడమే కాకుండా అమరావతిని ప్రపంచ క్రీడా పటంలో ఉంచుతుంది" అని కేశినేని శివనాథ్ చెప్పుకొచ్చారు. స్టేడియంతో పాటు 2029 జాతీయ క్రీడలను అమరావతిలో నిర్వహించేందుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రణాళికలు యోచిస్తోంది. ఉత్తర కోస్తా ఏపీ, విజయవాడ, రాయలసీమలో మూడు ప్రత్యేక క్రికెట్ అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు శివనాథ్ వెల్లడించారు. భారత మాజీ క్రికెటర్లు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ ఈ అకాడమీలలో శిక్షణను పర్యవేక్షిస్తారు.

## ఆర్టీసీ సమ్మె నోటీస్

### ఆ రోజు నుంచి బంద్ అంటూ అల్టిమేటం

- మొదటి పేజి తరువాయి

పరిష్కారించాలంటూ సోమవారం (జనవరి 27) ఆర్టీసీ జేఏసీ నేతలు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు సమ్మె నోటీసు ఇచ్చారు. మొత్తం 21 డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టారు ఆర్టీసీ ఉద్యోగులు. తమ సమస్యలు పరిష్కరించకపోతే 2025, ఫిబ్రవరి 9న సమ్మె బాట పడతామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. సమ్మె నోటీసు అందజేత సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక జేఏసీ నేతలు పెద్ద ఎత్తున బస్ భవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నేతలు మాట్లాడుతూ.. నెలల పాటు పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మొత్తం 21 డిమాండ్లతో ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైన ఉద్యోగుల సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రభుత్వం ప్రైవేటు సంస్థల చేతుల్లో పెడుతుందని.. ప్రైవేటు కంపెనీల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావడం వల్ల తమ ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆందోళనను వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వంలో విలీనం, 2021 పీఆర్సీ, 2017 వేతన పెండింగ్ బకాయిల సమస్యలు పరిష్కరించలేదని.. ప్రభుత్వం వాటిపై దృష్టి సారించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి రోడ్డెక్కేందుకు సిద్ధమవడంతో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరీ.

## గద్దర్‌ను హత్య చేశారు.. అన్ని ఆధారాలున్నాయ్

- మొదటి పేజి తరువాయి

ప్రధాని మోడీ హయాంలో భారతదేశం అభివృద్ధి పాతాళంలోకి వెళ్లిపోయిందని విమర్శలు చేశారు. నిర్మల్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ఇక్కడ కనీసం మండల స్థాయి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలను ప్రజలేవరు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో సర్పంచ్ లు అప్పుల పాలయ్యారని విమర్శించారు. అందుకే పాలన్న రావాలి.. పాలన మారాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా శాంతి పార్టీ అభ్యర్థులు గెలిచిన గ్రామాల్లో వంద రోజుల్లోనే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు కేఏ పాల్. అలాగే.. మా పార్టీ గెలిచిన గ్రామాల్లో నిరుద్యోగులందరికి ఉద్యోగం కల్పించి చూపిస్తామన్నారు. గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వకపోవడంపై వివాదం నడుస్తోన్న విషయం తెలిసిందే. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను మోడీ సర్కార్ తోసిపుచ్చింది. గద్దర్‌కు పద్మ అవార్డు ఇచ్చేందుకు నిరాకరించింది కేంద్ర ప్రభుత్వం. గద్దర్‌కు ప్రతిష్టాత్మక పద్మ పురస్కారం దక్కకపోవడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు.

## బి ఆర్ టి యు తరపున పోటీ చేస్తున్న స్థానికొమ్ము శంకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. - నాయకులు రావులపల్లి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**ఐటీసీ పి ఎస్ పి డి, బిపిఎల్ గుర్తింపు సంఘం బి ఆర్ టి యు తరపున పోటీ చేస్తున్న కార్మిక నాయకుడు, నిజాయితీ పరుడు స్థానికొమ్ము శంకర్ రెడ్డి బాణం గుర్తు పై కార్మికులంతా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు. సోమవారం సారపాకలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు నిజాయితీ పరుడు కార్మిక నాయకుడు సానికొమ్ము శంకర్ రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి వెంకటరమణా రెడ్డి, బి ఆర్ టి యు ప్రెసిడెంట్ సానికొమ్మి శంకర్ రెడ్డి, భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు కోలారాజు, బి ఆర్ టి యు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులుగా కొండా కౌశిక్ నియామకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 27,** భద్రాచలంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం లో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడిగా కొండా కౌశిక్ నీ పార్టీ జిల్లా ఇన్చార్జి తడకల శివకుమార్ సమక్షంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియమించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఇంచార్జ్ తడకని శివకుమార్ మాట్లాడుతూ గతంలో పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన చల్లగుండ్ల సతీష్ చౌదరిని పార్టీ అవసరాల రీత్యా ప్రమోట్ చేయవలసిన కారణంగా చర్ల మండల పార్టీ బాధ్యతలు కొండ కౌశిక్ కి అప్పగించడం జరిగిందని అన్నారు కొండ కౌశిక్ శక్తి సామద్యాల పై పార్టీకి నమ్మకం ఉందని పార్టీని అభివృద్ధి చేయడంలో కౌశిక్ శక్తి వంచన లేకుండా పని చేస్తాడని బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంచుతూ బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తాడని ఎస్సీ ఎస్టీ బీసీలను ఐక్యను చేస్తాడని పార్టీ సంపూర్ణంగా నమ్ముతుందని ప్రజలు కూడా పార్టీని పార్టీ నాయకత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు

## ఆల్ పెన్షనర్స్ కి ప్రభుత్వమే బిల్డింగ్ కేటాయించాలి.

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కి బిల్డింగ్ కేటాయించాలి.
- సామాజిక కార్యక్రమాలలో ముందంజ.
- భద్రాచలం రిటైర్ ఉద్యోగుల సేవలు అభినందనీయం.
- మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవలు అందించి రిటైర్మెంట్ తర్వాత నాకు ఎందుకులే అని కూర్చోకుండా ప్రజలకు మరేంతో సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు తమ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, కంటి చికిత్సా శిబిరాలు యువతకు ఇతర సామాజిక సంఘాలకు ఆదర్శనీయమని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో తమ విలువైన సమయాన్ని ప్రజాసేవలో గడపడం మనమందరం గర్వించదగ్గ విషయమని,వీరి నుండి అనేక విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉందని వారి అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలందరూ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఇంతటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే కార్యాలయం నిర్మించుకునేందుకు పది సెంట్లు స్థలం, కోటి రూపాయల నిధులను సమకూర్చి సంస్థ సభ్యులు మరెన్నో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని, ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ విషయమై ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులుగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తగు చొరవ తీసుకోవాలని, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఫారెస్ట్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ తగు చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఫిబ్రవరి 20 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి- న్యూడెమోక్రసీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులు భాగంగా ఫిబ్రవరి 20న 6 గ్యారంటీల అమలు చెయ్యాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మణుగూరు లోని బస్టాండ్ సెంటర్లో కరపత్రాలు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు అధ్యక్షత వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ 426 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని వారన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ పరిష్కరించిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని వారు అన్నారు. అధికారంలో రావడం కోసం ఎన్నికల సమయంలో అధికారంలో కొస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇప్పటివరకు సర్వేల పేరుతో గ్రామసభల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బోగస్ ప్రకటనలు చేస్తున్నారు తప్ప నిజంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం లేదని వారు అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇంత వరకూ 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పోడు భూములకు హక్కు పత్రాలు గిరిజనులకు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని వారన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సీతా రామ ప్రాజెక్ట్ నీలను మొదటి ప్రాధాన్యత కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని వారన్నారు. మహాలక్ష్మి పథకం, కౌలు రైతుల పథకం, గృహ జ్యోతి పథకం, విద్య భరోసా కార్డు, పెన్షన్, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడం లేదని వారు అన్నారు. 6 గ్యారంటీ లతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాసామిక హక్కు అని చెప్పి ప్రశ్నిస్తున్న ఎంతోమంది మేధావులని విప్లవకారులను పి.డి యాక్ట్,ఉపా కేసుల పేరుతో నిర్బంధిస్తున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు కామ్రేడ్ జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు నాసర్ పాషా, మంగీలాల్, పి.ఓ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, జిల్లా నాయకులు సున్నం భూలక్ష్మి, రాపర్తి లక్ష్మి, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార్, న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వైయస్ రెడ్డి,లాలయ్య,నల్లా రమేష్,నాగార్జున,తదితరులు పాల్గొన్నరు.

## "ఎలక్ట్రిషియన్ డే" సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ భద్రాచలం యూనియన్ ఆధ్వర్యంలో "ఎలక్ట్రీషియన్ డే" సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వేదికగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులందరూ కచ్చితంగా ప్రభుత్వం ద్వారా లేబర్ కార్డును పొంది ఉండాలని , తద్వారా కార్మికులకు ప్రమాద బీమా ఆరు లక్షల రూపాయలు మరియు ఆ యూనియన్ కార్డు మీద ఉన్న మరెన్నో ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయాలను ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలని తెలియజేశారు. యూనియన్ల సభ్యత్వం ప్రతీ కార్మికులు పొందిఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, చింతాడి. వెంకటరెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, నాగేంద్ర, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల. వెంకట్, జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులు చుక్క సుధాకర్, సెక్రటరీ ఎస్కే రహీం, ట్రెజరర్, మండా పుల్లారావు, నాగేంద్ర, జయ నాగు, భరత్, రాజేష్, వాసు, లోకేష్, సిహెచ్ రవి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ ప్రైమరీ స్కూల్ నీ తనిఖీ చేసిన కాంగ్రెస్.పార్టీ నాయకులు

**జనవరి 27 (సికె న్యూస్ ) చేగుంట :**చేగుంట మండలంలోని చిన్నశివునూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ని మరియు పెద్ద శివనూర్ ప్రైమరీ స్కూల్ ని గ్రామల స్కూళ్లలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు, మధ్యాహ్న భోజనం గురించి, ఆయ ఉపాధ్యాయులను, సమస్యను అడిగి తెలుసుకుని, నిత్యవసర సరుకులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సాముద్దీన్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రభాకర్ ఉపాధ్యక్షులు బోళ్ల ప్రశాంత్ చిన్న షోను గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ మండల యువజన ఉపాధ్యక్షులు బోయిన శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు





## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**

**విధ్యానగర్లో గ్రామసమాఖ్య భవనం ప్రారంభం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**చుంచుపల్లిలో మహిళలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండల పరిధిలోని విధ్యానగర్లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన వెలుగు కిరణం గ్రామా సమాఖ్య కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితమయ్యే రోజులకు స్వస్తి పలకాలని సూచించారు. సమాఖ్య ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాల వైపు అడుగులు వేయడం ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొని కుటుంబానికి బాసటగా నిలవాలన్నారు. బ్యాంకులు సకాలంలో రుణాలు మంజూరు చేసి సంఖ్యలను ప్రోత్సహించాలని కోరారు. సమాఖ్య సౌకర్యార్థం భావన నిర్మాణానికి దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. స్థానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, కూనంనేని చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. అనంతరం సమాఖ్య సభ్యులు సాబీర్ పాషాను పూల మాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి మురళి, స్థానిక నాయకులు, దాతలు వర్ధన్ రావు, శ్యామ్, కృష్ణ, కృష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, రాంబాబు, మని, రామకృష్ణ, ప్రభ, సామినేని రామారావు, మాగోరెడ్డి, రాణి, ప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దుస్తుల వితరణ



**పలమనేరు నియోజకవర్గం జనవరి 27 సి కె న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో, మధుమోహన్రావు సామాజిక సేవా కార్యకర్తగా....ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటారు . చలికాలంలో పలమనేరులో 12 నుండి 15 డిగ్రీల వరకు మాత్రమే ఎండ ఉంటుంది. 12లీ అంటే ఎంత చలి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇంతటి చలిని తట్టుకుంటూ....అనాధలు, యాచకులు ఉండటాన్ని చూసి చలించిన మధుమోహన్రావు

ఈరోజు, పదిమందికి దుస్తులు వితరణగా ఇవ్వడమే కాకుండా, వారికి ఆప్యాయంగా వాటిని తొడిగి, సేవ అంటే ఇది అని చూపించిన మధుమోహన్రావును పలమనేర్ ప్రజలు కొనియాడుతున్నారు.

## సింగరేణి కార్మికుని ఔదార్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**కంది విజయలక్ష్మి జ్ఞాపకార్థం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి యాభై కిలోల బియ్యం కూరగాయలు అందజేత. మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుడు ఓసి-2 ఆపరేటర్ కంది వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి జ్ఞాపకార్థం సోమవారం అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి యాభై కిలోల బియ్యం కూరగాయలు వితరణగా అందజేసి తమ ఔధార్యాన్ని చదువుకున్నారు. ఈ కార్యక్రమంలో దాత కంది వెంకటేశ్వర్లు, ఆపరేటర్ బత్తుల కృష్ణ, సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 27,** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 10173 మంది రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణం లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ,టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి , ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్య నాయకులతో పాదయాత్రతో విజయ శంఖం పూరించిన సానికొమ్ము శంకర్ రెడ్డి..






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**బూర్గంపాడు మండలం. సారపాక గ్రామంలో బి.ఆర్. టి.యు, సి.ఐ. టి.యు, ఐడియల్ యూనియన్, ఎస్సీ ఎస్టీ బీసీ ,మైనారిటీ ఆర్గనైజషన్ మరియు ముఖ్య నాయకులతో పాదయాత్రతో విజయ శంఖం పూరించిన సానికొమ్ము శంకర్ రెడ్డి..

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి.. బి ఆర్ ఎస్ నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి.. సెక్రటరీ షేక్ అజీమ్.. సీఐటీయూ మల్లికంటి వెంకటేశ్వర్లు.. కేతేపల్లి ప్రవీణ్.. ఐడిల్ యూనియన్ అధ్యక్షులు సాబీర్, కేసుపాక నరసింహ రావు, బహుజన మధు మహారాజ్ మరియు బి ఆర్ టి యు యూనియన్ ముఖ్య సభ్యులు పాల్గొని పార్టీ ఆఫీస్ నుండి బయల్దేరి సారపాక మెయిన్ సెంటర్ నుండి ముత్యాలమ్మ పేట మీదుగా, తాళగుమ్మూరు, మస్జీద్ రోడ్ మీదుగా మళ్ళీ పార్టీ ఆఫీస్ వరకు పాదయాత్ర చేసి ఐటీసీ ఎంప్లాయిస్ కి మంచి భవిష్యత్తు ఉండే విధంగా కృషి చేస్తానని బి.ఆర్.టి యు అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి తెలిపారు. అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాదయాత్రలో మహిళలు హారతిల తో నీరాజనులు పలికి విజయ తిలకం దిద్దారు.. ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# మరణంలో వీడని భార్యా భర్తల బంధం.

- భర్త మరణించిన గంటల వ్యవధిలోనే భార్య మృతి.
- సామాజిక కార్యకర్త కర్నె రవి ఇంట విషాదం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,** మూడుముళ్లు, ఏడడుగుల తో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. అనారోగ్యంతో భర్త మృతి చెందిన గంటల వ్యవధిలో భార్య కూడా కన్నుమూసింది. ఈ విషాద ఘటన మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగింది. భార్యాభర్తల బంధం శాశ్వతం. వారిరువురు ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం.. ఇది నిజం.. అందుకు సజీవ సాక్ష్యం ఆ దంపతుల జీవితం.. వివరాల్లోకి వెళ్తే పగిడేరు గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నే రవి తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఈనెల 24న మృతి చెందారు .కాగా, తన భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య కర్నె నాగమ్మ గుండె ఆగిపోయింది. జీవితాంతం తోడు నీడగా ఉంటామని చేసిన పెళ్లి నాటి ప్రామాణాన్ని పాటిస్తూ భర్త వెంటే పయనించింది ఆ ఇల్లాలు. మృత్యువు లోను వారి బంధం విడిపోలేదు. సోమవారం భార్య నాగమ్మ గుండెపోటుతో మృతి చెందింది. గ్రామానికి చెందిన భార్య భర్తలు, సామాజిక కార్యకర్త రవి మాతృ మూర్తులు ఇద్దరు కొన్ని గంటల సమయం లోనే చనిపోవడంతో రవి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు ఆయనను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అన్నగారి విధి విచిత్రం.. ఇలాంటి కష్ట సమయంలో మీకు ఆ దేవదేవుడు మనో ధైర్యం ప్రసాదించాలని, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మరియు ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని మీకు, మీ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

# మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సింగ్ నరసింహారావు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి




జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం: మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ.. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ... మధ్యాహ్నం భోజనం కార్మికులు గత 22 సంవత్సరాలుగా శ్రమ దోపిడికి అవుతున్నారని, వీరికి రావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన కోడిగుడ్ల బిల్లలను 9, 10 తరగతి తరగతుల బిల్లలను, గత పది నెలల కాలంగా పెండింగ్లో ఉన్నాయని వీటిని తక్షణమే ఇవ్వాలని, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన రూ.2000 రూపాయల గౌరవ వేతనం,10 నెలలుగా పెండింగ్ ఉన్నాయని అలాగే గత విద్యా సంవత్సరంలో సీఎం పోషకాహారం పథకం ద్వారా పెట్టుబడి పెట్టి వడ్డించిన డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వలేదని, తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచకుండా రెండు కూరలు పెట్టాలని వంట కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారని, తక్షణమే మెను చార్జీలను ఒక్కో విద్యార్థికి రూ. 25 రూపాయలకు పెంచాలని కోడి గుడ్డు ధర రూ .8 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమాను 10 లక్షలు ఇచ్చి ఈఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదేలక్ష్మీనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్ సంఘం రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, %గూ×ుఖజ% జిల్లా ఉపాధ్యక్షులు మేము రాంబాబు, జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, టి.రామారావు, తాళ్లూరు లక్ష్మి, ఎస్.కే రహిమునిస, మండవ కృష్ణకుమారి, నెల్లూరు కోటమ్మ, సత్యవతి, రామానుజమ్మ, వెంకటేశ్వరరావు, వెంకటమ్మ, సాయమ్మ, మరియమ్మ, పూచి సీత, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, జయమ్మ, రత్నకుమారి, చిట్టెమ్మ, ఉప్పమ్మ, లక్ష్మీబాయమ్మ, రాములమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించండి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- ఐటిడిఎ, అటవీ శాఖ అధికారులకు వినతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మారుమూల ఏజెన్సీ గ్రామాల పోడు రైతులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు కోసం విద్యుత్, మోటార్లు ఏర్పాటు చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని లక్ష్మిపురం, బొజ్జలగూడెం, చింతకుంట గ్రామ పంచాయతీల్లో పర్యటించి అక్కడి పోడు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ శాఖ అధికారుల కు వినతిపత్రం అందించి ఐటిడిఎ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ మూడు గ్రామ పంచాయతీల్లోని గిరిజన రైతులు అనాదిగా పోడు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరి భూములకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు 120 మంది గిరిజన రైతులు తమ భూములకు విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయాలనీ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి త్రి పేస్ విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. సాబీర్ పాషా వెంట మండల నాయకులు దార శ్రీనివాస్, వర్స రామస్వామి, జోగా రామయ్య, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు వున్నారు.

# జనవరి 28న ఖమ్మంలో జరిగే %ూణుూఖ%ల విలీన సభను జయప్రదం చేయండి.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం %ూణుూఖ% ఆధ్వర్యంలో %ూ= దీ+ చీ=% డిగ్రీ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ..

ఈ కార్యక్రమంలో %ూణుూఖ% ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొనిమాట్లాడుతూ గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం,అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బిజెపి పరిపాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలకు పాల్పడి నిరుద్యోగుల గొంతు కోస్తుందన్నారు. ఇటీవలే బీహార్ లో పేపర్ లీకేజీ అయ్యి లక్షలాదిమంది విద్యార్థులు రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేశారన్నారు. విద్యార్థులకు బోధించే సిలబస్ లో మూఢనమ్మకాలను ప్రేరేపించే బాణామతి, చేతబడి, జ్యోతిష్యం లాంటి అంశాలను చొప్పిస్తుందన్నారు. మతోన్మాద ఫాసిస్టు రాజ్యాన్ని నిర్మించేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని విద్యార్థులుగా దీనిని తిప్పి కొట్టాల్సిన తక్షణ కర్తవ్యం నేడు ఉందన్నారు.

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ చిన్న చిన్న సమస్యలను కూడా విద్యా కమిషన్కు ముడి పెట్టడం వల్ల కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. వేలాది పాఠశాలలను మూసి వేయడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగం రోజురోజుకు తీవ్రమైన సమస్యలతోని సుడిగుండంలోకి వెళు తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పిడిఎస్యు బలమైన పోరాటాల నిర్మిస్తుందన్నారు. రెండు విప్లవ సంఘాల ఐక్యత దానికి తోడ్పాటున అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చందు సాగర్ భాను రవికుమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ రావడం మాదిగలకు దక్కిన గౌరవం....

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**స్థానిక ఆదర్శ నగర్ కాలనీ నందు ఎంఎస్పి , ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశం ఉద్దేశించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు భద్రాచలం మండలం ఇంచార్జ్ అలవాల రాజా మాదిగ పెరియార్ పాల్గొని మాట్లాడుతూ..... 30 ఏళ్ళ ఆత్మగౌర పోరాట యోధులు గౌరవ మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ సమాజానికి దక్కిన గౌరవం అని అన్నారు. మందకృష్ణ మాదిగ పేదల సంక్షేమం కోసం చేస్తున్న పోరాటం పద్మశ్రీ తో సత్కరించడం సంతోషకరమని అన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమానికి భద్రాచలం నుండి ఇంటికొక వ్యక్తి సంకకు డప్పుతో మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎస్పి, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ, భద్రాచలం మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ ఉంగుటూరు వీరరాఘవులు మాదిగ, మంద నరేష్ మాదిగ, గోడేటి వెంకన్న మాదిగ, శెట్టి బాలాజీ, తోకల సాయి మాదిగ, నగేష్, నరం దాస్ శివకృష్ణ, నవీన్, ఎంఎంఎస్ జిల్లా నాయకులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, గద్దల కృష్ణవేణి, తోకల సమత, కోటా ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని ప్రశంసించిన ఆదివాసీ సంఘాల నాయకులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**

భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణం లో నిర్మించి ఉన్న ఆదివాసి మ్యూజియం లో సరికొత్తగా ఆదివాసీల జీవనశైలి ప్రతిబింభించేలా ఆదివాసి గృహాలు నిర్మించి, వారు నిత్యం తీసుకునే ఆహారాల ప్రదర్శన కోసం స్టాల్స్, పార్క్ ను ఆదివాసీ సంఘాల నాయకులు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి మ్యూజియాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దుతూ, ఆదివాసిలు నివసించే గృహాలను నిర్మించి ఆదివాసి వంటకాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రాజెక్టు అధికారిని కొనియాడారు. ఈ సందర్భంగా వారు ప్రాజెక్ట్ అధికారిని కలిసి ఆదివాసీల ఆచార వ్యవహారాల కి సంబంధించి చర్చించి మ్యూజియం లో మార్పులు చేర్పులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్షులు పూనెం కృష్ణ దొర, ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ, కొండ రెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర నాయకులు కొండ్రు వీరస్వామి, ఆదివాసి నాయకులు ఎస్. రవికుమార్, కనితి రాధ మరియు నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని.

## ఎంపీడీవోకు వినతిపత్రం.

## కెర్చుపల్లి మాజీ సర్పంచ్ మద్దెల మంజుల.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు 27 జనవరి.** నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని కెర్చిపల్లీ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల ఆధ్వర్యంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ రేషన్ కార్డులు రైతు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఈ సంక్షేమ పథకాల ఇంటింటి సర్వే తప్పుల తడకగా ఉందని రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జంగయ్య నరసింహ చారి మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు.
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 27,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాల లో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితుల కు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల ను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారుల తో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒగ్గు కళాకారుడు నంద నరేష్ స్వామి కి గౌరవ డాక్టరేట్ అవార్డుఅందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 27.**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని బైరాన్ నగర్ కాలనీ కొలను పాక గ్రామస్తులు నంద నరేష్ స్వామి అమెరికాలో , %ఖూూ

% ప్రముఖ ఒగ్గు కళాకారుడు నంద నరేష్ కు బర్కిలీ, చికాగో, (యూఎస్ఏ )కు చెందిన యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ను శనివారం తమ యూనివర్సిటీలో రిటైర్డ్ జడ్జ్ మధుసూదన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒగ్గు కళా రంగంలో నంద నరేష్ చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగిందని తెలిపారు. టెక్నాలజీ సహాయంతో ఒగ్గు కళా రంగంలోని విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా భవిష్యత్ తరాలకు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. నంద నరేష్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న ఒగ్గు కళా ను తాను సోషల్ మీడియా వేదికగా సమాజానికి తెలియజేస్తున్న తనను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత చురుకుగా తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు. యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ అందించడం తనకిచ్చిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు వస్తాయి

- మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) జనవరి 27 అర్హులందరికీ సంక్షేమ పథకాలు వస్తాయని ఆత్మకూరు మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ భూమి లేని నిరుపేదలందరికీ సంవత్సరానికి 12,000 వేల రూపాయలు ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా ఈ పథకాలు అన్ని అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుంది ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ఇల్లులు ఇవ్వలేదు రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోరే పార్టీ ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వస్తాయి దరఖాస్తు చేసుకోని వాళ్ళు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# సిపిఎం పార్టీ కార్యాలయం కి భూమి పూజ చేసిన నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) జనవరి 27 పల్లెర్ల గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయం కి భూమి పూజ చేసిన సిపిఎం పార్టీ నాయకులు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుణవేణి స్వామి మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యాలయం కోసం ఎంతో కష్టపడి శ్రమించి ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగింది ఎన్నో ఏండ్ల కల నెరవేరింది పేద ప్రజల హక్కుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ బాలపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం,ఉపకార కార్యదర్శి ఎస్కె హమీద్,మాజీ సర్పంచి నాయిని నర్సింహా రెడ్డి,సిపిఎం పార్టీ నాయకులు,గోపాల్ రెడ్డి,రామ్ రెడ్డి యాదిరెడ్డి,కృష్ణారెడ్డి, ఎస్కె హైమద్ రాజిరెడ్డి వీరయ్య,గోపాల్ నర్సయ్య,స్వామి శ్రీను,ఉమేష్,సంఘపాక స్వామి రామ్మోహన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి,శ్యామల,నర్సింహా,సోమేశ్ ఎల్లయ్య,సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలి



**ఎంపీడీవోకి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు**

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) జనవరి 27 మండలం తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాలేదని రిసర్వే చేయించి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని ఎంపీడీవో రాములు కి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ నాలుగు పథకాలు మండలంలో అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్పోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్,బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడి మహేష్,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,శ్యామల నరేష్ ,పరకాల రాంబాబు,సూర్య కోసం నరేష్ బొంత,పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మండల కేంద్రానికి చెందిన పలువురి లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఈ రోజు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు వారి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది...

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్,ఎద్దు వెంకన్న,బీసీ సెల్ పట్టణ అద్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్ బూడిది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# అక్రమ మొరము రవాణా అరికట్టండి

- తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందించిన టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**వాజేడు మండల పరిధిలోని చింతూరు పంచాయతిలో గల ఇసుక రీచ్ గతంలో భీమవరం పేరుతో నమోదు చేసి నడిపించారు.అదే భీమవరం ఇసుక రీచ్ మరల ప్రారంభించుటకు రేజింగ్ కాంట్రాక్టర్ అంతర్గత రోడ్లు నిర్మించుటకు గాను ఎలాంటి అనుమతులు లేకుండా మోరం తవ్వకాలను చేపడుతున్నారు అని స్థానిక తహశీల్దార్ కు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమళ్ల రామకృష్ణ రెడ్డి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తరలిస్తున్న భీమవరం ఇసుక రీచ్ రేజింగ్ కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇరు పార్టీల నాయకులు మండల తహసిల్దార్ కు వినతి పత్రంను అందజేశారు.




# కృష్ణానది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ఏడు ట్రాక్టర్లపై కేసు.....



**పెబ్బేరు జనవరి27 (సి కే న్యూస్)**అనుమతులు తేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.పెబ్బేరు మండలం రంగాపురం కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా కొద్దీ రోజుల నుంచి చేస్తున్నట్లుగా సమాచారం మేరకు

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కృష్ణానది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను సోమవారం పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి పట్టుకున్నారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం...పెబ్బేరు మండలం రంగాపురం గ్రామశివారులోని కృష్ణానది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 1.ముచ్చర్ల బీసన్న %ఖూ32ు%6008,2.బొగ్గ దామోదర్ %ఖూ32ు%8852,3.బొగ్గ మల్లేష్ %ఖూ32ు%4478,4.నరేందర్ రెడ్డి %ఖూ32ూ%1220,5.యాదగిరి %ఖూ06జుజ%4275,6.ప్రకాష్ %ు+32ు%1253,7.ద్యావర్ల గణేష్ %ఖూ31దీ%6551 లకు,చెందిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉచిత ఇసుక అనేది నిర్దేశించిన ప్రాంతంలోనే తీసుకెళ్లాలని ఎక్కడ పడితే అక్కడ నుంచి ఇసుక తరలించరాదని హెచ్చరించారు

# పిపిఎల్ 15 ఎడిషన్ విజేత మన్యం రైడర్స్




**పెబ్బేరు జనవరి27 (సి కే న్యూస్)**శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా పిపిఎల్ 15 ఎడిషన్ ఫైనల్లో రిషి రైడర్స్ పై మన్యం రైడర్స్ టీం ఘన విజయం సాధించారు.మొదట బ్యాటింగ్ చేసినటువంటి మన్యం రైడర్స్ 10 ఓట్లు పూర్తిచేసుకుని 6 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేశారు.తదనంతరం 103 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగినటువంటి రిసీ రైడర్ టీం ఐదు వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేశారు.ఇట్టి పిపిఎల్ 15 ఎడిషన్ కు మొదటి నగదు బహుమతి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 50వేల రూపాయలు,రెండో నగదు బహుమతి బి.జగన్నాథం 30వేల రూపాయలు,మూడవ నగదు బహుమతి బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి 20వేల రూపాయలను అందించడం జరిగిందని క్రికెట్ టీం సభ్యులు తెలిపారు

## ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ ను సన్మానించిన...నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్



ఎమ్మిగనూరు టౌన్, (సి కే న్యూస్)ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపో కు నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ సి మద్దిలేటి నాయుడు ను సోమవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ కార్యదర్శి సి .మద్దిలేటి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాల, శాలువ తొ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజనల్ కార్యదర్శి మద్దిలేటి మాట్లాడుతూ ఎమ్మిగనూరు డిపోకు ఇన్చార్జి డిఎం గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. డిపోను అభివృద్ధి బాటలో నడిపించి,అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో అధ్యక్షులు లక్ష్మన్న, ఎమ్మిగనూరు డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎం. రఫిక్, ముస్తాక్ అహ్మద్, వై. ఆర్. చంద్ర, డిపో అడ్వైజర్ గోపి, ఖాజావలి, ఎన్.డి. గిరి, లక్ష్మీకాంత్, గ్యారేజీ కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేత


- విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- విద్యాశాఖకు 20 శాతం నిధులు కేటాయించాలి
- బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్



చౌటుప్పల్. (సి కే న్యూస్) విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహాలింగం లు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు రావాల్సిన 7500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20 వేలకు పెంచాలని కోరారు.చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలని,విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేసి విద్యార్థులకు ఇస్తానన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలన్నారు.యువతలకు స్కూటీలు, సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 రూపాయలు పెంచడంతోపాటు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగలకు 3000ల నిరుద్యోగభృతి ఇవ్వాలన్నారు. విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో కు అందజేసిన వినతిపత్రం ద్వారా తెలిపారు.ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి

- ఎంపీడీవో కు కేర్చిపల్లి మాజీ సర్పంచి మద్దెల మంజుల నాగరాజు వినతి




వలిగొండ (సి కే న్యూస్) నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని కెర్చిపల్లీ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంజుల నాగరాజు మాట్లాడుతూ రేషన్ కార్డులు,రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు, ఈ సంక్షేమ పథకాల ఇంటింటి సర్వే తప్పుల తడకగా ఉందని రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జంగయ్య, కళ్లెం అశోక్ రెడ్డి, నరసింహ చారి, కంచి అంజయ్య, కోన అశోక్, కళ్లెం శ్రీకాంత్ రెడ్డి, గుండు రాజారెడ్డి, దొడ్డారపు సురేష్, బండారి లక్ష్మయ్య, కొండయ్య, కంచి నరసింహ, కంచి రమేష్, మహిళా నాయకులు ప్రేమలత, పర్వతమ్మ, ధనమ్మ, కంచి సుశీల, కంచి భాగ్య, చంద్రకళ, భూలక్ష్మి, అలివేల, కలుకూరి బాలమ్మ, సుమలత ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.బాధితుల తరపున పోరాడుతున్నందుకు మాజీ సర్పంచ్ మంజుల నాగరాజుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాంగ్రెస్ పాలనా చూసి ఓర్వలేని వాళ్లే విమర్శలు చేస్తారు :యువజన మండల అధ్యక్షుడు గౌరరాపు సర్వేశ్వరరావు

**పదేళ్లలో రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ పార్టీ ఆపార్టీ నాయకులకు మాట్లాడే అర్హతలేదు**

సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ : కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే సహించేది లేదు యువజన కాంగ్రెస్ వాజేడు మండల అధ్యక్షుడు గౌరరాపు సర్వేశ్వరరావు వాజేడు మండలం ధర్మారం గ్రామంలో యువజన కాంగ్రెస్ వాజేడు మండల అధ్యక్షుడు గౌరరాపు సర్వేశ్వరరావు ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు చూసి బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారని, పాలనపై అవగాహన లేని కొందరు నాయ కులు పిచ్చి పట్టినట్లు వ్యాఖ్యలు చేయడం సరికాదు అన్నారు. గత పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని సిగ్గు మాలిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు నీతి కబుర్లు చెప్పడం సరికాదని ఎద్దేవా చేశారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం రాజకీయాలకు అతీతంగా పథకాలు కేటాయించ డం వల్ల బిఆర్ఎస్ కార్యకర్తలకు కూడా లబ్ది చేకూరడం సహించలేక పోతున్నా రని ఆరో పించారు. గతంలో కమిషన్లు, దోపిడీలు కబ్జాలు చేసిన నాయకులు నేడు నీతులు చెపుతున్నారని ఆరోపించారు బీఆర్ఎస్ నాయకుల మాయల బారిన పడకుండా ప్రజలను కాపాడుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఈ ఉన్నారని తెలిపారు.

## బీసీ విద్యార్థి సంఘం పోస్టర్ విడుదల

**-బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్**



చౌటుప్పల్. (సి కే న్యూస్).తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ, ఇతర వృత్తి విద్య కోర్సులు చదివే లక్షలాదిమంది పేద బీసీ, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ బకాయిలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం సమర శంఖారావం పోస్టర్ను వారి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో నేడు బడుగు విద్యార్థుల చదువులు అటకెకించారని,గత టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం బడా కాంట్రాక్టర్ల బిల్లులను వేల కోట్లు విడుదల చేస్తూ%ౌ% బడుగు వర్గాల విద్యార్థుల ఫీజుల నిధులు మాత్రం విడుదల చేయకపోవడం చాలా అన్యాయమని అన్నారు.

విద్యార్థుల ఉన్నత విద్యను పట్టించుకోకుండా, ఫీజుల బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడంతో రాష్ట్రంలోని లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మరో కొద్ది రోజుల్లో విద్యార్థుల వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అందవలసిన పూర్తి రియంబర్స్మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను నిర్వహిస్తున్నామని ఈ సమర శంఖారావం కు వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చి విజయవంతం చేయాలని బండిగారి శ్రీధర్ గౌడ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు సూర్య తేజ ,నవీన్, మహేష్ రవీందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి.

గీసుగొండ మండలం (సి కే న్యూస్)సోమవారం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు మాట్లాడుతూ..

ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇందుకోసం ఆర్థిక చేయూతను అందిస్తుందని అన్నారు.

మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



ముందుకు వెళుతుందని అన్నారు.

సంఘం లో మినీ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసి తద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి, మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్పించి, రాష్ట్రవ్యాప్తంగా విక్రయించుటకు తగు ప్రణాళికలు చేస్తున్నామన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో 'భేటీ బచావో, భేటీ పఢావో'.



సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, (సి కే న్యూస్)జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'భేటీ బచావో, భేటీ పఢావో' లో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా లింగ వివక్షత అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ గ్రామంలో తెలంగాణా సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల (బాలుర) లో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నారాయణ ఖేడ్ ఆర్ శ్రీశైలం ప్రసంగిస్తూ బాలల హక్కులు, చట్టాలను పోక్స్ చట్టం, నిర్భయ చట్టం, హెల్ప్ లైన్ నంబర్స్ 100,101,108,1098 గురించి, సైబర్ నేరాలు, మద్యపానం, ధూమపానం వల్ల జరిగే అనర్ధాల గురించి తెలియచేస్తూ.. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. చదువుతోపాటు బాలురకు అన్ని రంగాల్లో అభివృద్ధి అవసరం అని సూచించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి మాట్లాడుతు లింగ సమానత్వం,మరియు బాలురు క్రమశిక్షణ, తోటివారితో ఎలా మసులుకోవలో, మహిళలు, ఆడ పిల్లలను ఎలా గౌరవించలో వివరించారు. బాలుర ఉన్నత చదువులు చదివి , సమాజంలో ఉన్నతమైన వ్యక్తిత్వం గల వ్యక్తులుగా జీవించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రాదానచార్యులు, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ జమున, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ స్పెషలిస్ట్ పి నర్సింలు ,ఉపాద్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ గా మద్దిలేటి నాయుడు.



ఎమ్మిగనూరు టౌన్, (సి కే న్యూస్)కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ గా సి మద్దిలేటి నాయుడు బాధ్యతలు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ఆర్టీసీ డిపో ఇంచార్జి గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, పదోన్నతి పై ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ గా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. డిపో అభివృద్ధికి అందరి సహాయ సహకారం తో కృషి చేస్తానని, అలాగే స్థానిక ఎమ్మెల్యే సహకారం తో డిపో అభివృద్ధికి బాటలు వేస్తానని తెలిపారు.ప్రయాణకుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తూ, వారి ప్రయాణానికి కావాల్సిన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు.

## విద్యార్థులు విషయపరిజ్ఞానం, ప్రావీణ్యము,చైతన్యాన్ని పొందినప్పుడే సైబర్ వలలో పడరు...

**ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ అధికారి ఎం. ఉపేంద్రబాబు.**



ఎమ్మిగనూరు (సి కే న్యూస్)ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సుశీలమ్మ అధ్యక్షతన ముఖ్య అతిథులు గా ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ అధికారి ఎం. ఉపేంద్రబాబు హాజరై విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు .ముందుగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సైబర్ నేరాలు ఎక్కువైపోయి, చాలామంది వారి అకౌంట్లో డబ్బు పోగొట్టుకొని మోసపోతున్నారని,అలాంటి వాటిలో చాలా జాగ్రత్తలు పాటించి జీవితాన్ని గడపాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఎమ్మిగనూరు ఎస్ డి పి ఓ ఉపేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకొని అన్ని విషయాలలో ప్రావీణ్యము కలిగి, చైతన్యాన్ని పొందినప్పుడే ఇలాంటి సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా ఉంటారని, రోడ్డుమీద వెళ్లేటప్పుడు కనీస నియమాలు పాటించినట్లయితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండగలరని తెలిపారు. పెద్దకడుబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని అలా కాకుండా సైబర్ నేరాలకు అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడడం వంటి నేరాలు చేయకుండా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఆఫీసు సూపరింటెండెంట్ కే మద్దిలేటి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక


# అమెరికాను వణికిస్తున్న చలిగాలులు, కార్చిచ్చు


అమెరికాలోని లాస్ ఎంజెల్స్ లో చెలరేగిన కార్చిచ్చు క్రమంగా తీవ్రమవుతుండా...అక్కడి అత్యయిక పరిస్థితి ప్రకటించాల్సి వచ్చింది. ఇప్పటికే.. వేల ఎకరాలకు అలుముకున్న మంటలు రానురాను మరింత బలంగా మారి.. దట్టమైన అటవీనీ కాల్చేస్తున్నాయి. ఇప్పటి వరకు అగ్ని కీలల కారణంగా.. లాస్ ఎంజెల్స్, కాలిఫోర్నియా నగరాల్లో ఏకంగా 10 మంది చనిపోగా, 1 లక్షా 30 వేల మందిని బలవంతంగా అక్కడి నుంచి తరలించాల్సి వచ్చింది. ఈ అగ్నిప్రమాదంలో.. బాలివుడ్ కి చెందిన ఎంతో మంది నటీనటుల ఇళ్లు దగ్ధమవుతున్నాయి. వాటిలో.. పారిస్ హిల్టన్, ఆడమ్ బ్రోడే, బిల్లే క్రిస్టల్ సహా మిగతా వారి ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇప్పటికే.. హాలివుడ్ స్టూడియోస్ ఉన్న కొండ అగ్నిప్రమాదంలో చిక్కుకోగా.. ఆస్కార్ అవార్డుల ప్రకటనను అగ్నిప్రమాద తీవ్రత దృష్ట్యా రెండు రోజుల పాటు వాయిదా వేశారు.అమెరికాలోని విస్తారమైన అడవుల్లో నిత్యం అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. కానీ.. ప్రస్తుతం అక్కడ చలి కాలం నడుస్తుంది. ఓ వైపు అతి శీతల గాలులు అమెరికాను గడగడ వణిస్తున్నాయి. ఈ తరుణంలో.. అగ్ని ప్రమాదం జరగడానికి కారణాలేంటా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా.. అమెరికా చరిత్రలోనే పూర్తి చలికాలంలో ఇలాంటి అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం.. వింతగా ఉంది అంటున్నారు అక్కడి ప్రజలు. అయితే.. దట్టమైన అడవిలో నుంచి వేసిన పవర్ కేబుళ్లు ఈ ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. కానీ.. ఆ విషయాన్ని పూర్తిగా నిర్ధరించేందుకు వీలు లేదంటున్నారు. స్పష్టమైన కారణాలు తెలియాలంటే.. ఇంకా సమయం పడుతుందని అంటున్నారు. 2022, 2023లోని శీతాకాలాల్లో లాస్ ఏంజిల్స్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో పూర్తిగా తడి వాతావరణం ఉంది. కానీ.. ఈ శీతాకాలంలో దక్షిణ కాలిఫోర్నియాలో అనూహ్యంగా పొడి వాతావరణం ఏర్పడింది. దాంతో భారీగా వృక్ష సంపద అంతా ఎండిపోయింది. ప్రస్తుతం.. అగ్ని ప్రమాదం వేగంగా వ్యాప్తి చెందుతున్న మార్గం.. ఇలా పొడిగా మారిన మార్గమే.నాసా ప్రకారం అక్టోబర్ నుంచి దక్షిణ కాలిఫోర్నియాలో చాలా తక్కువ వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. దాంతో ఈ ప్రాంతంలో రికార్డు స్థాయిలో శీతాకాలమైనా పొడి వాతావరణం ఏర్పడినట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో అక్టోబర్ 1 నుంచి 0.03 అంగుళాల (0.08 సెంటీమీటర్లు) వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో.. భూమి తడి వాతావరణాన్ని కోల్పోయిందని, అడవులు సైతం బాగా పొడిగా మారిపోయాయని అంటున్నారు.లాస్ ఏంజెలెస్ లోని ఈశాన్య ప్రాంతంలోని పర్వతాల దగ్గర తొలుత ఈ మంటలు మొదలు కాగా.. క్రమంగా బలమైన గాలులతో మిగతా ప్రాంతాలకు వ్యాప్తిస్తున్నాయని అంటున్నారు. దాంతో పాటూ పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతంలో మరో అగ్గి రాజుకుంది. ఇది తీరం వెంట ఉన్న సెలబ్రిటీల నివాస ప్రాంతం మొత్తాన్ని కమ్మేసింది. ఇప్పటివరకు రెండువేల ఇళ్ళు అగ్నికి ఆహుతి కాగా.. దాదాపు రూ. 5 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందని ఓ అంచనా.ఈ సీజన్‌లో కాలిఫోర్నియాలో శాంటా అనా గాలులు సాధారణంగా ఉంటాయి. కానీ ఈ సంవత్సరం అవి అసాధారణంగా చాలా బలంగా ఉన్నాయంటున్నారు వాతావరణ శాస్త్రవేత్తలు. ఈ కారణంగానే.. పొడి వాతావరణంలో రాజుకున్న కార్చిచ్చు.. బలమైన గాలులు తోడవడంతో మరింత పెద్దవిగా మారిపోయి, వేగంగా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని అంటున్నారు. అక్టోబర్–జనవరి మధ్య గ్రేట్ బేసిన్ ఎడారులలో అధిక పీడనం ఏర్పడుతుంది. ఈ అధిక పీడనం సవ్యదిశలో తిరుగుతూ.. గాలిని పడమర వైపునకు, తీరం వైపునకు తీసుకొస్తుంది. ఈ గాలులు.. సియెర్రా నెవాడా, శాంటా అనా పర్వతాల మీదుగా వీస్తుందంటున్న శాస్త్రవేత్తలు.. అక్కడే ఇవి తేమను కోల్పోయి, వేడెక్కుతాయని అంటున్నారు. పైగా.. పర్వతాల మధ్య నుంచి ప్రవహించడంతో చాలా వేగంగా వీస్తాయని అంటున్నారు. ఇప్పుడు ఈ గాలుల వల్లే.. దక్షిణ కాలిఫోర్నియా మీదుగా వీచే సమయానికి.. గాలి వేగంగా, పొడిగా, వెచ్చగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే.. ఈ గాలులు అగ్ని కీలల్ని మరింత ఉద్ధృతంగా వీచేలా చేస్తున్నాయని అంటున్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇవి మనిషిపై నేరుగా, పరోక్షంగా అనేక ప్రభావాల్ని కలిగిస్తున్నాయి. కాలిఫోర్నియాలో కొన్నేళ్లుగా.. అడవుల్లో మంటలు భారీగా చోటుచేసుకుంటున్నాయి. ప్రతీసారి.. వేల ఎకరాల్లోని వృక్ష సంపద అగ్నికి ఆహుతి అవుతోంది. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్ –2021 ప్రకారం.. గత రెండు దశాబ్దాల్లో సగటు అగ్ని ప్రమాదాల నిష్పత్తి పెరిగింది అంటున్నారు. వీటన్నింటికీ.. కారణం అంతర్జాతీయంగా పెరిగిన ఉష్ణోగ్రతలే అంటున్నారుఓవైపు అగ్ని కీలలు.. అమెరికాలోని సగం ప్రాంతాన్ని చుట్టుముట్టి ఇబ్బంది పెడుతుంటే.. మరోవైపు భారీగా కురుస్తున్న మంచుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో –18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరంగా మారింది. అమెరికా అధికారుల లెక్కల ప్రకారం.. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాలు మంచు తుఫానులో కూరుకుపోయినట్లు తెలుస్తోంది.ఆయా ప్రాంతాల్లోని ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా? 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం పడిందని అంటున్నారు. ప్రస్తుతానికి..యూఎస్ లోని ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు అక్కడి అధికారులు.ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను తీవ్రంగా వణికిస్తోంది. ఈ రాష్ట్రాల్లో అత్యల్పంగా 0 నుంచి ?15 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అమెరికా వాతావరణ శాఖ వెల్లడిస్తోంది. ఈ మొత్తంలో.. అమెరికాలోని చాలా ప్రాంతాలు స్థంభించిపోగా.. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు మూతపడ్డాయి. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు చెబుతున్నారు.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

- క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
- మానవ పరమైన తప్పిదాలకు చెక్
- వైద్యుల పని సులభతరం
- దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
- రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
- వేగంగా నూతన ఔషధాల పరిశోధన







మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

# 'గోట్' సినిమా వల్ల డిప్రెషన్‌లోకి వెళ్లా: మీనాక్షి చౌదరి

టాలీవుడ్ లో ఇప్పుడు మంచి డిమాండ్ ఉన్న హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. ఓవైపు స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు యంగ్ హీరోల సరసన హీరోయిన్ గా చేస్తోంది. గతేడాది అర డజను చిత్రాలతో అలరించిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోంది. ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సంక్రాంతి పండగకు విడుదల కాబోతోంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ 'ది గోట్' సినిమా తర్వాత తనపై విపరీతంగా ట్రోల్స్ వచ్చాయని, దాంతో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాయని తెలిపింది. లేటెస్ట్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన జీవితంలోని కష్టమైన అధ్యాయాన్ని పంచుకుంది. తలపతి విజయ్ సరసన హీరోయిన్ గా నటించిన 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' విడుదలైన తర్వాత ఆన్‌లైన్‌లో ఆమెను చాలా ట్రోల్ చేసారని వెల్లడించింది. "గోట్ సినిమాలో నటించిన తర్వాత, నన్ను చాలా మంది ట్రోల్ చేశారు. అవి చూసి ఎంతో బాధపడ్డాను. నేను ఒక వారం పాటు డిప్రెషన్ లోకి వెళ్ళాను. కానీ 'లక్కీ భాస్కర్' చిత్రంతో నాకు మంచి ప్రశంసలు వచ్చాయి. ఇప్పటి నుండి నేను మంచి సినిమాలు చేయడంపైనే దృష్టి పెట్టాలని అప్పుడే గ్రహించాను" అని మీనాక్షి తెలిపింది.వెంకట్ ప్రభు దర్శకత్వంలో విజయ్ ద్విపాత్రాభినయం చేసిన యాక్షన్ థ్రిల్లర్ "ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్"(ది గోట్). ఇందులో మీనాక్షి చౌదరి, స్నేహ, ప్రభుదేవా, ప్రశాంత్, లైలా కీలక పాత్రలు పోషించారు. కథానుగుణంగా సినిమాలో మీనాక్షి పాత్రను విజయ్ పాత్ర చంపేస్తుంది. మీనాక్షి క్యారక్టర్ కు ఎక్కువ స్పేస్ కూడా లేదు. తొలి రోజే మిశ్రమ స్పందన తెచ్చుకున్న ఈ చిత్రం.. విజయ్ స్టార్ పవర్ తో బాక్సాఫీస్ వద్ద గట్టెక్కింది. 440455.63 కోట్ల వసూళ్లతో 2014లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన తమిళ చిత్రంగా నిలిచింది. అయితే ఈ సినిమా తర్వాత తనపై బాగా ట్రోలింగ్ జరిగినట్లుగా మీనాక్షి చెబుతోంది.

ఇకపోతే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో విక్టరీ వెంకటేష్ తో కలిసి నటిస్తోంది మీనాక్షి చౌదరి. ఇదొక ఎక్స్ కాప్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ఎక్సలెంట్ వైఫ్ ల మధ్య జరిగే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్టైనర్ గా ప్రచారం చేయబడుతోంది. ఇందులో పోలీసాఫీసర్ గా, వెంకీ మాజీ ప్రేయసిగా మీనాక్షి కనిపించనుంది. పోలీస్ క్యారక్టర్ చేయాలనేది తన డ్రీమ్ అని, కెరీర్ తొలినాళ్లలోనే అలాంటి పాత్ర చేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఎంటర్టైనింగ్ గా సాగే కాప్ రోల్ నటించడం కొత్త అనుభూతిని పంచిందని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది.'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇందులో మీనాక్షితో పాటుగా మరో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ నటించింది. వెంకటేష్ భార్యగా, నలుగురు పిల్లల తల్లి పాత్రలో ఐశ్వర్య కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సాంగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సంక్రాంతికి తప్పకుండా సక్సెస్ సాధిస్తుందని నిర్మాత దిల్ రాజు ధీమాగా ఉన్నారు. 2025 జనవరి 14న తేదీన ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఇక మీనాక్షి చౌదరి ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో కలిసి 'అనగనగ ఒక రాజు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.





సారా-జేన్ డయాస్ తన ఫ్యాషన్‌తో హృదయాలను ఆకర్షిస్తుంది



కరీనా కపూర్ బీచ్ సెల్ఫీలు కొత్త లక్ష్యాలను నిర్దేశించాయి.



# చైతన్య అప్పటి వరకు బిజీనా..?

అక్కినేని నాగ చైతన్య ఈమధ్యనే శోభిత ధూళిపాలను పెళ్లాడారు. పెళ్లైన ఈ రెండు వారాలు కూడా పుణ్యక్షేత్రాలు తిరుగుతూ వచ్చిన ఈ జంట త్వరలో హనీమూన్ కి వెళ్తున్నారని తెలుస్తుంది. క్రిస్మస్ టైం లో చైతన్య, శోభిత ఫారిన్ వెళ్తారని జనవరి ఎండింగ్ వరకు అక్కడే ఉంటారని తెలుస్తుంది. జనవరి చివర్లో వచ్చి తండేల్ ప్రమోషన్స్ లో పాల్గొంటారని తెలుస్తుంది.నాగ చైతన్య శోభిత లు పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు అక్కినేని ఫ్యాన్స్ తో పాటుగా సినీ ప్రియులను అలరించాయి. నాగ చైతన్య, శోభిత ఇద్దరు పెళ్లికి ముందే కొన్నాళ్లు డేటింగ్ లో ఉన్నారు. ఐతే ఆ వ్యవహారాన్ని ఎక్కడ బయట పడకుండా జాగ్రత్త పడ్డారు. ఐతే వారు షేర్ చేస్తున్న ఫోటోల వల్ల మీడియా కొన్ని వార్తలు రాసినా ఫైనల్ గా ఎంగేజ్ మెంట్ తో వారు షాక్ ఇచ్చారు.డిసెంబర్ ఫస్ట్ వీక్ లో అంగరంగ వైభవంగా శోభిత పెళ్లి జరిగింది. ఈ పెళ్లిని కేవలం ఇరు కుటుంబాల బంధువులు వెల్ విషర్స్ మాత్రమే పాల్గొన్నారు. నాగ చైతన్య తండేల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఆ సినిమా షూటింగ్ కోసమే గుబురు గడ్డం పెంచాడు. తండేల్ సినిమాను చందు మొండేటి డైరెక్ట్ చేస్తున్నారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో బన్నీ వాసు ఈ సినిమా నిర్మిస్తున్నారు.తండేల్ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా నుంచి రిలీజైన ఫస్ట్ సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. 2025 శివరాత్రి కానుకగా తండేల్ సినిమా రిలీజ్ ప్లాన్ చేశారు. జనవరి ఎండింగ్ లో రిటర్న్ అవ్వాలని చూస్తున్న చైతన్య అప్పటి నుంచి తండేల్ ప్రమోషన్స్ లో పాల్గొంటాడని తెలుస్తుంది.

మరోపక్క శోభిత పెళ్లి తర్వాత సినిమాలు కొనసాగిస్తుందా లేదా అన్న దాని మీద క్లారిటీ రాలేదు. ప్రస్తుతం ఆమె వాణిజ్య ప్రకటనలు చేస్తుంది. వాటి ద్వారా బాగానే సంపాదిస్తుంది. హాలీవుడ్ సినిమాల్లో కూడా నటించిన శోభిత ఆఫ్టర్ మ్యారేజ్ కంప్లీట్ హౌస్ మేడ్ గా ఉంటుందా లేదా మళ్లీ ముఖానికి రంగేసుకుంటుందా అన్నది తెలియాల్సి ఉంది.